

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

గురువారం 18, సెప్టెంబర్ 2025 పేజీలు - 8


# ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం

**- సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో కీలకం - నిరంకుశ పాలనకు విముక్తి**

**- 2014 జూన్ 2 తేదీన తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు**

**- రోడ్లు, భవనాలు సినిమ ఆటోగ్రాఫ్ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**







నల్లగొండ ఉమ్మడి జిల్లా బ్యూరో

వెట్టి నుంచి తెలంగాణ మట్టికి, ఈ ప్రాంతానికి" విముక్తి కలిగిన సెప్టెంబర్ 17ను పురస్కరించుకొని తెలంగాణ ప్రజా ప్రభుత్వం నిర్వహిస్తున్న తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నామని రోడ్లు, భవనాలు సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ సందర్భంగా బుధవారం జిల్లా పోలీస్ పరేడ్ గ్రామంలో జాతీయ పతాకావిష్కరణ చేసిన అనంతరం మంత్రి మాట్లాడారు. నిజాం నిరంకుశత్వంపై నిప్పురవ్వలై ఎగిసిపడిన ఎందరో త్యాగధనుల పోరాట ఫలితం నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్య మన్నారు. ఈ నేలపై ప్రజాస్వామ్యం పరిఢవిల్లాలని తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో అమరులైన త్యాగధనులకు, స్వాతంత్ర్య సమరయోధులకు, తెలంగాణ అమరవీరులకు శిరస్సు వంచి జోహార్లు అర్పిస్తున్నానని మంత్రి వెల్లడించారు. సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో కీలకమైన రోజు, 1948వ సంవత్సరంలో సరిగ్గా ఇదే రోజున భారత ప్రభుత్వం 'ఆపరేషన్ పోలో'ని నిర్వహించి నిరాంకుశ పాలనకు విముక్తి కల్పించిందని పేర్కొన్నారు. ఒకవైపు దేశమంతా స్వేచ్ఛావాయులు పీలుస్తుంటే తెలంగాణ సమాజం నిజాం నిరంకుశ పాలనలో భూస్వామ్య, జాగీర్దారీ, వెట్టి చాకిరి, బలవంతపు పన్నుల వసూళ్లు, రజాకార్ల ఆగడాలతో తెలంగాణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని వివరించారు. రైతులు, మహిళలు, సకల జనులంతా ఏకమై ఆయుధాలు ధరించి, హైదరాబాదు సంస్థానాన్ని భారత యూనియన్లో విలీనం చేయాలని సాయుధ పోరాటం ఉధృతం చేశారని తెలిపారు. అనంతరం, ఆంధ్ర మహాసభల ద్వారా మగ్దూం మోహియోద్దీన్, రాజ్ బహదూర్ గౌర్, రామానందతీర్థ, మాడపాటి హనుమంత రావు, బూర్గుల రామకృష్ణా రావు, కొండా వెంకట రంగారెడ్డి, రావి నారాయణ రెడ్డి వంటి మరెందరో మహానుభావులు తెలంగాణ ప్రజలను చైతన్యపరిచారని, పోరాటాలకు, త్యాగాలకు ఆత్మగౌరవానికి నిలువెత్తు సంతకం నల్లగొండ జిల్లా. తెలంగాణ సాయుధ పోరాటంలోనూ నల్లగొండ జిల్లా కీలక పాత్ర పోషించిందని వివరించారు. నల్గొండ జిల్లాలో ప్రతీ ఊర్లో త్యాగాల చరిత్ర ఉన్నది. ఆనాటి నుంచి నేటి దాక నల్లగొండది నిత్య పోరాటాలు, నిలువెల్ల గాయాలు, ఆత్మర్పణలు, అలుపెరగని పోరాటాలని, ఉద్యమ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య నుంచి మొదలుకుంటే.. భీంరెడ్డి నర్సింహా రెడ్డి, బొమ్మగాని ధర్మభిక్షం, ఆరుట్ల రామచంద్రారెడ్డి, చాకలి ఐలమ్మ, బద్దం ఎల్లారెడ్డి, జిట్టా రామచంద్రారెడ్డి, కట్కూరి రామచంద్రారెడ్డి, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలా దేవి, సుశీల దేవి, సుద్దాల హనుమంతు, బొందుగుల నారాయణ రెడ్డి వంటి ఎందరో త్యాగధనులు ఈ నేల స్వేచ్ఛ కోసం నిరంకుశ పాలకులకు ఎదురొడ్డి నిలిచి చరిత్ర పుటాల్లో నిలిచిపోయారని చెప్పారు. వందలాదిగా వచ్చిన రజాకార్లు భైరాన్‌పల్లిపై దాడి చేసి, 340 మందిని, గుండ్రాంపల్లిలో 26 మంది సాయుధ పోరాటవీరులను రజాకార్ల గూండాలు

మిగతా 2లో

# కేజీబీవీ, ఇంటర్మీడియట్ ఫలితాలపై దృష్టి సారించాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**





నల్గొండ జిల్లా బ్యూరో

కెజిబివి, ఇంటర్మీడియట్ కళాశాలలో ఫలితాలను పెంచడంపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆయా పాఠశాలలు, ఇంటర్ కళాశాలల ప్రిన్సిపాల్స్‌ను ఆదేశించారు.

మిగతా 2లో

# తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని మతోన్మాదులు వక్రీకరిస్తున్నారు

**- స్వాతంత్ర్య సమరయోధులకు సన్మానం**

**- తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సభలో సిపిఎం మాజీ పొలిట్ బ్యూరో సభ్యురాలు బృందా కరత్**





నలగొండ ప్రతినిధి, మేజర్ న్యూస్ : బిజెపి పార్టీ రజాకార్ పేరుతో చరిత్రను వక్రీకరిస్తూ, రాజకీయ ప్రయోజనాలు కోసం హిందూ ముస్లింల మధ్య మత ఘర్షణను సృష్టిస్తుందని సిపిఎం మాజీ పోలిట్ బ్యూరో సభ్యురాలు బృందాకరత పేర్కొన్నారు. బుధవారం నల్లగొండ పట్టణ కేంద్రంలోని సుభాష్ సెంటర్లో ఏర్పాటు చేసిన తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సభకు ఆమె హాజరై ప్రసంగించారు. భూ స్వాములు జమీందారులు జాగ్రత్తలు దోపిడీ దౌర్జన్యాలకు వ్యతిరేకంగా భూమికోసం భుక్తి కోసం పెట్టి సాకిరి కోసం 1946 సెప్టెంబర్ 11 నుంచి1951అక్టోబర్ 21వరకు 5 ఏళ్ల సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం ప్రపంచ చరిత్రలోనే సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ పోరాటమని ఆమె అబి వర్ణించారు. కమ్యూనిస్టు పార్టీలు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట ప్రాధాన్యతను యువత ముందుంచేందుకు నిరంతరం కృషి చేస్తున్నాయని చెప్పారు. బిజెపి సెప్టెంబర్ 17ప్రాధాన్యతను వక్రీకరించి ముస్లింల నుంచి హిందువుల విమోచనగా చేస్తున్న ప్రచారాన్ని తెలంగాణ ప్రజలుగమనించాలన్నన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం గ్రామాలలో బలపడుతున్న సందర్భంలో అణిచివేయడానికి1940లో భూస్వాములకు, నిజాం రాజుకు సహకరించడానికి రజాకార్ల సైన్యాన్ని ఖాసీం రజ్వీ ఏర్పాటు చేసి, ప్రజలమీద విరుచుకుపడ్డారని గుర్తు చేశారు. భారతదేశంలో తెలంగాణ విలీనం తర్వాత పటేల్ సైన్యాలకు, ప్రజా కార్లు సహకరించారని ఆమె తెలిపారు. 1951లో తెలంగాణ సాయుధ పోరాట విరమణ వరకు రజాకార్లు ఇండియన్ యూనియన్ సైన్యాలకు ఏజెంట్లుగా పని చేశారని ఆమె చెప్పారు. 1946లో జమిందార్ విసునూరు రామచంద్రారెడ్డి చాకలి ఐలమ్మ భూమిని స్వాధీనం చేసుకున్నాడని, చాకలి ఐలమ్మ భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం సాగించిన విరోచిత పోరాటానికి ఎర్రజెండా అండగా నిలిచిందని అన్నారు.

మిగతా 2లో

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ ః రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం మండలంలోని పొనుగోడు గ్రామసమీపంలో చోటు చేసుకుంది. ఎస్ఐ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం నేరేడుచర్ల మండలం ఫత్తేపురం గ్రామానికి చెందిన ఊరె శ్రీనివాస్ (58) తన గ్రామం నుండి మర్రికుంట మీదుగా గరిడేపల్లి మండల కేంద్రానికి ద్విచ్రవాహనంపై వస్తుండగా పొనుగోడు గ్రామ సమీపంలోకి రాగానే వెనుక నుండి వేగంగా వచ్చిన లారీ ఢీకొనడంతో శ్రీనివాస్ అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్య, కుమార్తె ఉన్నారు. ఈ ప్రమాద ఘటనతో ఫత్తేపురం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ప్రమాద సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు





గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో శ్రీనివాసులు, ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో విజయ్ భాస్కర్, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై పసుపులేటి మధు జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఎస్సై మధు మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగఫలం.. రాచరికపు పాలన నుంచి విముక్తి పొంది భారత యూనియన్‌లో విలీనమైన తెలంగాణ సెప్టెంబర్ 17 శుభదినం రోజున ప్రజా పాలన దినోత్సవంగా జరుపుకోవడం జరిగిందని తెలియజేశారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను సీజ్

## సబ్ కలెక్టర్ నారాయణ అమిత్





మిర్యాలగూడ టౌన్, మేజర్ న్యూస్ : మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ఆకస్మిక తనిఖీ సందర్భంగా, మిర్యాలగూడ మండల పరిధిలోని తడకమల్ల గ్రామం నుండి అక్రమంగా ఎటువంటి వేబిల్ కానీ పర్మిషన్ కానీ లేకుండా ఇసుక రవాణా చేస్తున్న ఒక ట్రాక్టర్‌ను పట్టుకోని సీజ్ చేయడం జరిగింది. ఈ విధంగా అక్రమ కార్యకలాపాలలో పాల్గొనకూడదని, భవిష్యత్తులో నియమావళిని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సబ్-కలెక్టర్ నారాయణ అమిత్ స్పష్టం చేయడం జరిగింది. సహజ వనరులను సంరక్షించడంలో ప్రజలు సహకరించి, ఇలాంటి కార్యకలాపాలను అధికారులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ఇట్టి తనిఖీలో డీఎస్పీ రాజశేఖర్ రాజ్, తహసీల్దార్, రూరల్ సీఐ. పిఎన్ డి.ప్రసాద్, యస్ఐ. లక్ష్మయ్య పాల్గొనడం జరిగింది.

# మహాసభను జయప్రదం చేయండి



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ ః ఈనెల 27న నిజామాబాద్‌లో జరగనున్న మార్కెట్ హమాలీ కార్మికుల రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి పిలుపునిచ్చారు. బుధవారం కొండమల్లేపల్లి మార్కెట్ యార్డ్‌లో జరిగిన హమాలీ కార్మికుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. హమాలీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏఐటియుసి నిరంతరం సమరశీల పోరాటాలు నడుపుతుందన్నారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు సమగ్ర చట్టం రూపొందించాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతు పండించిన పంటలకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించి వ్యవసాయ మార్కెట్ ద్వారానే విక్రయాలు జరిగేలా చూడాలన్నారు. మార్కెట్‌లో విక్రయాలు జరగకపోవడం వల్ల కార్మికులు పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఉందన్నారు. హమాలీ కార్మికుల సమస్యలను చర్చించి భవిష్యత్ పోరాట కార్యక్రమాన్ని ఈ రాష్ట్ర మహాసభలో నిర్ణయించడం జరుగుతుందని తెలిపారు. ఈ మహాసభకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆర్ బాలు, నాను, చందర్, నరసింహ, భాషా, సైదయ్య, బద్రు, శంకర్, వెంకటయ్య, ఇద్దయ్య పాల్గొన్నారు.

# మహబూబాబాద్ నుండి ఎంజిబిఎస్ డీలక్స్ బస్సు సర్వీస్




అర్వపల్లి మేజర్‌న్యూస్ ః మహబూబాబాద్ డిపో నుంచి ఆర్టీసీ డీలక్స్ బస్సు ప్రతిరోజు ఉదయం నాలుగు గంటల 15 నిమిషాలకు బయలుదేరి మరిపెడ బంగ్లా తానంచెర్ల నూతనకల్ తుంగతుర్తి మీదుగా అర్వపల్లికి ఉదయం 7 గంటలకు చేరుకుంటుంది. ఇక్కడ నుండి జాజిరెడ్డిగూడెం, వంగమర్తి, నకిరేకల్ మీదుగా ఉదయం 10 గంటలకు ఎంజిబిఎస్‌కు చేరుకుంటుంది. తిరిగి అక్కడ నుంచి ఉదయం 11 గంటలకు బయలుదేరి మళ్లీ అదే రూట్లో అర్వపల్లికి మధ్యాహ్నం 1.30 వరకు మహబూబాబాద్‌కు సాయంత్రం 4.30 వరకు చేరుకుంటుందని డిపో మేనేజర్ శివప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# జిపిఓలకు సబ్-కలెక్టర్ కార్యాలయంలో శిక్షణ

మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ డివిజన్ పరిధిలో కొత్తగా నియమించబడిన జీపీఓలకు మూడు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని మిర్యాలగూడ సబ్-కలెక్టర్ కార్యాలయం, నందు ఏర్పాటు చేయడం జరిగింది. బుధవారం కార్యాలయం నందు నిర్వహించిన మొదటి రోజు శిక్షణా కార్యక్రమాన్ని సబ్-కలెక్టర్ నారాయణ అమిత్ పరిశీలించి,




జీపీఓలతో మాట్లాడడం జరిగింది. వారు మాట్లాడుతూ.ప్రజా సంక్షేమం రెవెన్యూ శాఖ లక్ష్యాలను దృష్టిలో ఉంచుకొని, బాధ్యతాయుతంగా తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాల్సిందిగా జీపీఓలకు సూచనలు చేయడం జరిగింది. అలాగే, అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు సమర్థవంతంగా చేరేలా అంకితభావంతో, నిజాయితీతో పని చేయాలని జీపీఓలను ఆదేశించడం జరిగింది. కార్యక్రమం నందు డిఏ ఓ.శ్రీనివాస్ శర్మ, తహసీల్దార్లు సురేష్, కృష్ణయ్య రఘు పాల్గొనడం జరిగింది.

# మహాయజ్ఞంలో పాల్గొన్న ఎమ్మెల్యే



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతి సందర్భంగా స్వర్ణకార యూనియన్, కార్పెంటర్స్ యూనియన్స్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలోని శివాలయం విశ్వకర్మ కార్పెంటర్స్ యూనియన్ భవనం నందు నిర్వహించిన మహా యజ్ఞ మహెూత్వంలో పాల్గొన్న శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గ స్వర్ణకారులు, కార్పెంటర్స్ అందరూ శ్రీ విరాట్ విశ్వకర్మ స్వామి వారి ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ కారులు, కార్పెంటర్స్, నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# జెండా పూజా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ పట్టణం ఎన్ఎస్‌పి క్యాంప్ గ్రౌండ్‌లో హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఎడవెల్లి శ్రీనివాస రెడ్డి అధ్యక్షతన దసరా ఉత్సవాలు ప్రారంభం జెండా కార్యక్రమంలో జెండాకు పూజలు చేసి పట్టణ పుర ప్రముఖుల సమక్షంలో జెండా ఆవిష్కరణ జరిగినది. అట్టి కార్యక్రమంలో పాల్గొన్న మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ ఉత్సవ సమితి వారు గత 27 సంవత్సరాలుగా మిర్యాలగూడ పట్టణంలో దసరా ఉత్సవాలు పట్టణ ప్రముఖులు,అన్ని రాజకీయ పార్టీల సహకారంతో హిందూ సోదరులు కులమతాలకు అతీతంగా అందరూ కలిసి పండుగ జరుపుకునే అవకాశం కల్పించడం అభినందనీయం అని అన్నారు. ఈ సంవత్సరం కూడా దుర్గామాత నవరాత్రులు, శమీ పూజ, రావణ దహనంతో పాటు దసరా పండుగ యొక్క విశిష్టత ప్రజలకు తెలియపరిచే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, పట్టణ ప్రజలందరూ కార్యక్రమంలో పాల్గొని దుర్గామాత ఆశీస్సులు పొందాలని పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరినారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ ధనావత్ చిట్టిబాబునాయక్, మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్, పట్టణ పుర ప్రముఖులు అన్ని రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## పాస్ పోర్ట్ పోయినది

నా పేరు మర్రి అనిల్ కుమార్, గ్రామం మోత్కూర్, జిల్లా యాదాద్రి భువనగిరి. ఈ నెల 5న నా బైక్ పై ఓ పని నిమిత్తం ఇంటి నుంచి మోత్కూర్ లోని పోతాయిగడ్డ అంబేద్కర్ చౌరస్తాకు వెళుతుండగా నా బైక్‌లో ఉన్నటువంటి పాస్ పోర్ట్ (పాస్ పోర్ట్ నెంబర్ 3401366) పడిపోయింది. దయచేసి నా పాస్ పోర్ట్ ఎవరికైనా దొరికితే 9963561424 నెంబర్‌కు సమాచారం ఇవ్వగలరు.

# తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు



నేరడుగొమ్ము, మేజర్‌న్యూస్ : నేరడుగొమ్ము మండల కేంద్రంలోని శ్రీవాణి కాన్సెప్ట్ స్కూల్లో సెప్టెంబర్ 17ను పురస్కరించుకొని డైరెక్టర్ గొట్టిముక్కల గణేష్ శర్మ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంతోనే నిజాం నుండి విముక్తులము అయ్యామని తెలంగాణకు స్వాతంత్రం వచ్చిందని చెప్పారు. అందరికీ 1947 ఆగస్టు15 స్వాతంత్ర్యం వస్తే మన తెలంగాణకు 1948 సెప్టెంబర్ 17న స్వాతంత్ర్యం వచ్చిందని తెలిపారు.ఎందరో వీరుల త్యాగ ఫలితం గా తెలంగాణకు స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. ఆపరేషన్ పోలో ద్వారా సర్దార్ వల్ల భాయి పటేల్ కృషితో స్వాతంత్ర్యం సిద్ధించిందని చెప్పారు.ఈ యొక్క కార్యక్ర మంలో డైరెక్టర్ గొట్టిముక్కల గణేష్ శర్మ, ప్రిన్సిపాల్ గిరి శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యా యిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



***హాలియా :*** నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం హాలియా తాసిల్దార్ కార్యాల యంలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు జరుపుకోవడం జరిగినది, ఎమ్మార్వో రఘు మాట్లాడుతూ 1947, ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్రం వచ్చినప్పుడు హైద రాబాద్ సంస్థానం భారతదేశంలో భాగమై లేదు. హైదరాబాద్ సంస్థానం నిజాం పాలన లో మగ్గుతూ ఉండేది. అప్పుడు భారత తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ సూచన మేరకు అప్పటి కేంద్ర హోంశాఖ మంత్రి సర్దార్ వల్ల భాయ్ పటేల్ ఆధ్వర్యంలో 1948, సెప్టెంబర్ 13న భారత సైన్యం హైదరాబాద్ సంస్థా నంపై ఆపరేషన్ పోలో పేరుతో సైనిక చర్య చేపట్టింది. భారత ప్రభుత్వ సైనిక చర్యకు తలొగ్గిన నిజాం ప్రభువు 1948 సెప్టెంబర్ 17న భారత ప్రభుత్వానికి లొంగిపోయి హైదరాబాద్ సంస్థానాన్ని విలీనం చేయడం జరిగింది. 2023వ సంవత్సరం తెలంగాణ రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం పేరుతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైన రోజును ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం నిర్వహించాలని చెప్పి నిర్ణయించి గత సంవత్సరం సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని రాష్ట్రంలో అధికారికంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగానే తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం వేడుకలలో భాగంగా హాలియా తాసిల్దార్ కార్యాలయం నందు మహనీయుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి మూడు రంగుల మూవె న్నల జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రఘు, ఆర్ఐ అశోక్ రెడ్డి, సర్వేర్ ఇంద్ర, ఎంపీ ఎస్ఓ రవి, పిట్టల నరసింహ, అనిల్ కుమార్, వెంకటేశ్వర్లు, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.



***మిర్యాలగూడ టౌన్ :*** మిర్యాలగూడ పట్టణంలోని సబ్-కలెక్టర్ కార్యాలయం నందు తెలంగాణ ప్రజా పాలన దినోత్స వం 2025 వేడుకలలో భాగంగా సబ్-కలెక్టర్ నారాయణ అమిత్ చే పతకావిష్క రణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, మరి కొంతమంది అధికారులు నాయకులు, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.



***మిర్యాలగూడ టౌన్ :*** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ సందర్భంగా మిర్యాల



గూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీశంకర్ నాయక్ ఆధ్వర్యంలో ఎమ్మె ల్యే క్యాంప్ నందు జండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించి అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ నందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జండా ఆవిష్క రణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 1948 సెప్టెంబర్ 17న నిజాం పాలిత హైదరాబాద్ రాజ్యం అంటే మన తెలంగాణ భారత సమాఖ్యలో విలీనమైంది. ఈరోజును మన తెలంగాణ ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల ప్రకారం ప్రజా పాలన దినోత్సవం ఘనంగా నిర్వహిం చడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, మండల పార్టీ, బ్లాక్ కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, గ్రామ శాఖ, ఎన్ఎస్‌యుఐ, ఐఎన్‌టియుసి నాయకులు, కార్యకర్తలు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

***మునుగోడు :*** సంక్షేమ పథకాలు అందించడంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం చిర





స్థాయిలో నిలిచిందనీ బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పెంబల్ల జానయ్య అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం మునుగోడు మం డల కేంద్రంలో బీజేపీ మండల పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 17 సెప్టెంబర్ సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవతో నిజాం మెడలు వంచి హైదరాబాద్ రాజధానిగా స్వాతంత్ర ఫలా లని అందించారన్నారు. అనంతరం మండల కేంద్రంలో భారతదేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారతదేశాన్ని ప్రపం చంలో విశ్వ గురువు దిశగా నిరంతరం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుం దని అన్నారు. సిద్ధాంతాన్ని ప్రతి చిట్టచివరి పౌరునికి సంక్షేమ పథకాలు అందించ డంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో మండల వైద్యాధికారి నర్మదతో కలిసి రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు సీనియర్ నాయ కులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

***మునుగోడు :*** నియోజకవర్గ కేంద్రం మునుగోడులో బుధవారం మండల వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో ప్రజాపాలన దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తహసీల్దార్ కార్యాలయంలో ఇంచార్జ్ తహసీల్దార్ నెలపట్ల నరేష్, మండల పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి గంగుల యుగంధర్ రెడ్డి, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏడిఏ బి.వేణుగోపాల్, ఐకెపి కార్యాలయంలో ఏపీఎం గోసుల భాస్కర్, విద్యాశాఖలో తలమల్ల మల్లేశం, పోలీస్ స్టేషన్‌లో ఏఎస్సై హబిబుద్దీన్, మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి పి.రాజశేఖర్ రెడ్డి, పిఏసిఎస్ కార్యాలయంలో సీఈఓ సుఖేందర్‌లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజాసేవకు అంకితభావంతో పని చేయాలనీ ప్రతిజ్ఞ చేశారు. ప్రజలు ఎప్పుడైనా కార్యాలయాలకు వచ్చినప్పుడు వారికి గౌరవం, సౌకర్యం కల్పించడం, సమస్యలను ఆలస్యం లేకుండా పరిష్కరించడం తమ ప్రధాన విధి అని పేర్కొన్నారు.



***చిట్యాల :*** తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా చిట్యాల పట్టణ కేంద్రంలో



బుధవారం బిజెపి జాతీయ జెండాను పట్టణ అధ్యక్షుడు గుండాల నరేష్ గౌడ్ ఆవిష్కరణ చేశారు. అనంతరం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా నార్కట్ పల్లి, రామన్నపేట, చిట్యాల మండలాల కార్యకర్తలు రక్తదానం చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నకిరేకంటి మొగులయ్య, మైల నరసింహ, పాల్వాయి భాస్కరరావు, మాస శ్రీనివాస్, కన్నెబోయిన మహాలింగం, పీకా వెంకన్న, కూరేళ్ల శ్రీను, నరసింహ, వెంకన్న, గంజి గోవర్ధన్ పాల్గొన్నారు.

***తుర్కపల్లి :*** తుర్కపల్లి మండల కేంద్రంలో తెలంగాణ విమోచన దినోత్సవం



సందర్భంగా బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యు డు పడాల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఉచితంగా వచ్చింది కాదని, ఎంతోమంది అమరవీరుల త్యాగాల పునాదులపై ఎంతోమంది మాన, ప్రాణ త్యాగాల ఫలితంగా ఏర్పడిన రాష్ట్రమని, అమరవీరుల త్యాగాల గుర్తుగా వారిని స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించాలని అన్నారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75 వ జన్మదిన వేడుకలు సందర్భంగా కేక్ కట్ చేసి హాస్పిటల్ లో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొక్కొండ లక్ష్మీనారాయణ, ఆకుల రమేష్, ఆకుల సైదులు, చాంద్ పాషా, కందుకూరి చిన్న చలమయ్య, శత్రు నాయక్, గోనె కృష్ణ, గుండెబోయిన మల్లేశం, శంకర్ నాయక్, మేకల పాండు, ఆకుల భాస్కర్, వాంకుడోత్ ఏలగల భాను ప్రసాద్, కందుకూరి వేణు, అశోక్ నాయక్, మోహన్‌నాయక్, తరుణి శ్రీహరి, బోగీకర్ శ్రీనివాస్, గుగులోతు నరేందర్ నాయక్, వంశీ, నీలం చరణ్ పాల్గొన్నారు.

***తుర్కపల్లి :*** తెలంగాణ సాయుధ పోరాటంలో మహనీయుల కీలకపాత్ర పోషించి తెలంగాణ సాధించుకున్న ఘనత ఆ మహనీయుల ఘన చరిత్ర అని గుర్తు చేశారు. తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ దేశ్యానాయక్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో లెంకల గీతారెడ్డి, పిఏసిఎస్ కార్యాలయంలో చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, పోలీస్ స్టేషన్లో ఎస్సై తక్యుద్దీన్, విద్యుత్ సబ్ స్టేషన్‌లో ఏ ఈ బిక్షపతి గౌడ్, పశు వైద్యశాలలో డాక్టర్ రామచంద్రారెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రుచిరా రెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు రాంపల్లి శ్రీనివాస్, అన్ని గ్రామాల్లోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వర్లు, సూపరిండెంట్ ఇన్నారెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ కల్పన, సీనియర్ అసిస్టెంట్లు సలీం, ప్రవీణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్లు జహంగీర్, సంతోష్ పాల్గొన్నారు

***కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో............***

తుర్కపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ బోర్ రెడ్డి వనజ హనుమంత రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు తుమ్మల మమ తా తిరుపతిరెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు రామగోని వెంకటేష్ గౌడ్, జిల్లా కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ దొంకని వెంకటేష్ యాదవ్, మండల ఉపాధ్యక్షులు పనగట్ల సుదర్శన్ గౌడ్, భూక్య రాజారాం నాయక్, యూత్ అధ్యక్షుడు వల్లపు రమేష్, మండల సేవాదళ్ అధ్యక్షుడు పాముల రాజు, టౌన్ అధ్యక్షుడు బొరెడ్డి మహిపాల్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు





చండూర్, మేజర్‌న్యూస్ : సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో చండూరు మున్సిపల్ కేంద్రంలో మండల, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు, పందుల సత్యం గౌడ్‌ల ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మున్సిపల్ ఇంచార్జ్ జిల్లా నాయకులు బొడిగ అశోక్ గౌడ్ మాట్లాడుతూ 1947లో బ్రిటిష్ పాలకుల కబంధహస్తాల నుండి భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, తెలంగాణ రాష్ట్రానికి మాత్రం ఎందరో తెలంగాణ అమరవీరుల ప్రాణ త్యాగాలతో, సర్దార్ వల్లభభాయ్ పటేల్ సైనిక చర్యతో నిజాం నవాబ్ కబంధ హస్తాల నుండి 1948 సెప్టెంబర్ 17న తెలంగాణకు విమోచనం వచ్చింది. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని గతంలో బి ఆర్ యస్, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. రానున్నది బిజెపి ప్రభుత్వమేనని అప్పుడు అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహిస్తామన్నారు. అదేవిధంగా మనదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీజీ 76వ పుట్టినరోజు సందర్భంగా స్థానిక బస్టాండ్ సమీపంలో భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు, పందుల సత్యం గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, బాణాసంచా కాల్చి ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రపంచంలో అత్యంత ప్రజాదరణ పొందిన ప్రధానిగా కీర్తి ప్రతిష్టలు పొందిన యుగపురుషుడు మోదీకి అని, ఆయన కృషి వల్ల నిస్వార్థ పాలన వల్ల దేశం అవినీతిరహిత, ఉగ్రవాద రహిత సుసంపన్న దేశంగా కీర్తించబడుతుందని అన్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా ఇత్తడి కళాకారులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కోమటి వీరేశం, సీనియర్ నాయకులు మేకల సుదర్శన్ రెడ్డి, చిలుకూరి అశోక్, జిల్లా పార్టీ కోశాధికారి కాసాల జనార్ధన్ రెడ్డి, బిజెపి జిల్లా నాయకులు సముద్రాల వెంకన్న, అన్నెపర్తి యాదగిరి, రావిరాల శ్రీను, బోడ ఆంజనేయులు, మాదగోని నాగార్జున, కళ్ళెం సురేందర్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శులు భూతరాజు స్వామి, సోమ శంకర్, ఆవుల అశోక్ యాదవ్, నాయకులు తడకమళ్ళ శ్రీధర్, గురజాల కృష్ణ, నలపరాజు యాదగిరి, దోటి శివ, సామ వెంకట్ రెడ్డి, కోమటి ఓంకారం, కర్నాటి శ్రీను, ఇరిగి శివ, చిట్టిప్రోలు వెంకటేశం, తోకల రవీందర్, చెనగాని శేఖర్, దోటి కిరణ్, గందు శ్రీకాంత్, మంచుకొండ సాగర్, తడకమళ్ళ అశ్విని, గురజాల అలివేలు, గందు లక్ష్మి, పున్న నరసింహ, ఆవుల వెంకన్న, రామలింగం, సైదులు తరి సురేష్, బూత్ అధ్యక్షులు గన్నవరం నాగరాజు, బోయపల్లి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

**నిడమనూరు :** నిడమనూరు మండలంలో గల ప్రభుత్వ కార్యాలయాలలో బుధవారం ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పోలీస్ స్టేషన్ లో ఉప్పు సురేష్, తాసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో జంగాల కృష్ణయ్య, మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ అంకతి సత్యం, ఎంపీడీవో, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో జెండా ఆవిష్కరించి ఘనంగా సంబరాలు నిర్వహించారు. కార్యాలయ కార్యదర్శులు, ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



**నేరేడుచర్ల :** పట్టణంలోని బిజెపి కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవ



వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించార. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి, చింతకుంట్ల రాజేష్‌రెడ్డిలు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత సర్దార్ వల్లభాయిపటేల్ నాయకత్వంలో ఆర్మీని పంపి అప్పి నవాబు జిన్నా సైన్యాన్ని ఓడించి తెలంగాణను సెప్టెంబర్ 17న భారతదేశంలో విలీనం చేయడం జరిగిందన్నారు. రజాకారుల పాలనలో తెలంగాణకు స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది వీరులు పోరాడి అమరులైనారన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు బాల వెంకటేశ్వర్లు, సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, పార్తనబోయిన విజయ్‌కుమార్, ఆకుల జగతయ్య, కొప్పుల రాంరెడ్డి, పల్లెపంగ వీరబాబు, పుల్లెంల సతీష్, ఉరిమళ్ల రామ్మూర్తి, బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కాలం నాగయ్య, ఉప్పెల్లి ప్రవీణ్, బైరెడ్డి బక్కిరెడ్డి, శంకర్‌రెడ్డి, చెంచల కిరణ్, కరుణాకర్, నందిపాటి హిందూజ, బుస్స విమల, గూడూరు చంద్రయ్య, గంధం శావయ్య, చెరుకు రాము,యడ్ల నాగమణి, ఏచూరి కృష్ణవేణి,దేవిరెడ్డి నాగిరెడ్డి పాల్గొన్నారు.

**మోత్కూర్ :** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అమరులైన వారి త్యాగ్యాలను గత



బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ ఆరోపించారు. బుధవారం మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని చెరువు కట్ట వద్ద తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు కాసోజు శ్రీకాంత్ చారి కాంస్య విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 1944లో ప్రారంభమైన తెలంగాణ సాయుధ పోరాటం, రజాకారులకు భూసాములకు వ్యతిరేకంగా జరిగిన ఈ మహత్తర పోరాటంలో నల్గొండ జిల్లా నుంచి సుమారు 3800 మంది అమరులయ్యారని, వారికి జోహార్లు అర్పిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని పదేళ్లు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం అమరుల త్యాగాలను అవమానపరిచిందని అన్నారు. శ్రీకాంత్ చారితో పాటు 1200 మంది మహనీయుల త్యాగ ఫలితంగా తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని వివరించారు. వారి త్యాగ్యాలకు గౌరవము ఇవ్వకుండా రాష్ట్ర సంపదను దోచుకున్నారని, కట్టిన ప్రాజెక్టులు కూలిపోతున్నాయని, వారి రాజ్యం కూలిపోయిందని అన్నారు. అమరుల త్యాగ్యాలను స్ఫూర్తిగా నిలుపుకునే క్రమంలో శ్రీకాంత్ చారి విగ్రహంతో పాటు, ఒక స్మారక భవనం కూడా నిర్మించే ప్రయత్నం చేస్తానని అన్నారు. భవిష్యత్తు తరాలు గుర్తు చేసుకుంటూ ముందుకు సాగేందుకు ఈ స్మారక చిహ్నాలు దోహదపడతాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవంగా జరుపుకుంటుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్న సంకల్పం ఎవరికి లేదన్నారు. తాను ఈ ప్రాంత బిడ్డగా తిరగని ప్రాంతం లేదని, తెలంగాణ ఉద్యమంలో తాను కూడా పాల్గొన్నానని తెలిపారు. నిస్వార్థంగా పనిచేసిన వారందరికీ జోహార్లు తెలిపారు. అనంతరం మున్సిపల్ కేంద్రంలో ఏర్పాటుచేసిన వనమాల షాపింగ్ మాల్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు, సింగిల్ విండో చైర్మన్ పి.వెంకటేశ్వర్లు, మున్సిపల్ మాజీ చైర్మన్ గుర్రం కవిత లక్ష్మీ నర్సింహారెడ్డి, ఏపీ ఐడిసి మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరి రెడ్డి, కాసోజు శ్రీకాంత్ చారి తల్లిదండ్రులు శంకరమ్మ, వెంకటాచారి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పైళ్ళ సోమిరెడ్డి, జిల్లా నాయకులు గుర్రం లక్ష్మీనర్సింహారెడ్డి, అవిశెట్టి అవిలుమల్లు, పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు, నాయకులు బి.వెంకటయ్య, బయ్యని రాజు, పి.స్వామి రాయుడు, మల్లారెడ్డి, అంజయ్య, యాదయ్య, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**అడ్డగూడూర్ :** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండల కేంద్రంలో సామాన్యులే పోరాట వీరులై రణ నినాదంతో నిరంకుశ నిజాంపై గెరిల్లా పోరాటం చేసి బండెనుక బండి కట్టి ఏ బండిలో పోతావు కొడుకో అని తరిమికొట్టిన సమరం నవాబుల గుండెల్లో దడ పుట్టించిన రోజు సెప్టెంబర్ 17 నిజాం నవాబుల నిరంకుశ పాలనకు సంళ్లు తెంచిన దినం రజాకార్ల అకృత్యాల నుంచి విముక్తి పొందిన దినం సెప్టెంబర్ 17, భూమి కోసం భుక్తి కోసం, తెలంగాణ విముక్తి కోసం తెలంగాణ ప్రజల స్వేచ్ఛా వాయువుల కోసం జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో అమరులైన వీరులను స్మరించుకుంటూ ఘన నివాళులర్పిస్తూ తెలంగాణ ప్రజా పాలన (విమోచన) దినోత్సవం సందర్భంగా పలు ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శేషగిరిరావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ శంకరయ్య జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ వెంకట్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ప్రాథమిక



ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ భార్గవి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ప్రభుత్వ ఉద్యోగులు, రాజకీయ నాయకులు సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద జాతీయ జెండాను మండల పార్టీ అధ్యక్షుడు ననుబోతు సైదులు జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ పుట్టినరోజు వేడుకల సందర్భంగా మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి పండ్లు పంపిణీ చేశారు. బిజెపి నాయకులు శ్యాం సుందర్‌రెడ్డి, కూరాకుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

**దేవరకొండ :** సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని



బుధవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖ, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్‌పి శరత్ చంద్ర పవార్, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ పాల్గొన్నారు. నిజాం నిరంకుశత్వాన్ని, రజాకార్ల దౌర్జన్యాలను ఎదిరించి, తెలంగాణ స్వాతంత్ర్య సాధనలో అమరులైన వీరులకు నివాళులు అర్పిస్తూ నల్లగొండ జిల్లా ప్రజలందరికి తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

**తుంగతుర్తి :** సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలోనే ఒక మైలురాయి అని తుంగతుర్తి



వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ తీగల గిరిధర్‌రెడ్డి అన్నారు. బుధవారం ప్రజా పాలన దినోత్సవ వేడుకలను పురస్కరించుకోని మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో జాతీయ పతాక ఆవిష్కరణ గావించిన అనంతరం మాట్లాడారు. 1948 సెప్టెంబర్ 17న నిజాం నియంతృత్వపై సామాన్యుడు సాయుధ పోరాటంతో సాధించిన విజయమే ఈరోజు మనం అనుభవిస్తున్న ప్రజాస్వామ్యం అన్నారు. ఏటా సెప్టెంబర్ 17న ప్రజా పాలన దినోత్సవ వేడుకలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, మార్కెట్ వైస్ చైర్మెన్ చింతకుంట్ల వెంకన్న, యూత్ సంఘం నాయకులు జోహర్, చైర్మెన్ సంజీవ, అన్నారం గ్రామశాఖ అధ్యక్షుడు కుంచాల ప్రవీణ్‌రెడ్డి, పెద్దబోయిన అజయ్, కొండరాజు, ఉపేందర్, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

**హాలియా బిఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో**



జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా హాలియాలో బిఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ అనుముల మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు జాతీయ జెండా ఎగరవేసినారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు వడ్డే సతీష్ రెడ్డి, నల్గొండ సుధాకర్, సురభి రాంబాబు, చెగొండి కృష్ణ, ఆవులు సైదులు, పిల్లి రాజు, సైదులు, బందిలి సైదులు, మాతంగి కాశయ్య, జానకి రాములు, రాంబాబు కృష్ణ, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విశ్వర్మజయంతి వేడుకలు



గరిడేపల్లి, మేజర్న్యూస్ : మండల కేంద్రంలో భగవాన్ శ్రీవిశ్వకర్మ జయంతి సందర్భంగా బుధవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ గోవిందమాంబ సమేత పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయంలో విశ్వకర్మ జయంతి ఉత్సవాలలో భాగంగా విశ్వకర్మ హోమం, గాయత్రి పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణులు, భక్తులు పాల్గొన్నారు.



***బీబీనగర్ :*** ప్రపంచపు తొలి వాస్తు శిల్పి విశ్వకర్మ జయంతి సందర్భంగా బుధవారం బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి తరుణ్ రెడ్డి హిందుస్థాన్ సానిటరి కంపెనీ ఆవరణలో బీఎంఎస్ పతాకాన్ని ఎగరవేసి తన సొంత నిధుల ద్వారా కంపెనీ కార్మికులకు దాదాపు 400 మందికి స్వీట్ బాక్స్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కంపెనీ కార్మిక నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

***యాదగిరిగుట్ట :*** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో విశ్వ కర్మ భగవాన్



జయంతి ఉత్సవాలు ఘనంగా విశ్వకర్మలు నిర్వహించారు. బుధవారం యాదగిరి గుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ వైకుంఠ ద్వారం వద్ద విశ్వకర్మ భగవాన్ చిత్రపటానికి పూల మాలలు వేసి పూజలు చేశారు.కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు. స్థానికులకు,భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఒడ్లోజి వెంకటేష్, అధ్యక్షులు శివకోటి వీరస్వామి, జనగాం రత్నయ్య చారి, కందూరి నరసింహ చారి, సిహెచ్ భగవత్ చారి, రాళ్ల బండి లక్ష్మయ్య, మహేష్, సిహెచ్ నరసింహచారి, పద్మనాభం శివ, కండోజి నరసింహా చారి, జనగాం గోపాల్ చారి కందూరి రాములు, కందూరి నరసింహ చారి, వరిగంటి దశరథ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య మహిళ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



కోదాడ, మేజర్న్యూస్ : స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ (ఆరోగ్య మహిళ, శక్తివంతమైన కుటుంబం) కార్యక్రమాన్ని కోదాడ ప్రభుత్వ హాస్పిటల్లో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అన్ని ఆరోగ్య కేంద్రాల యందు ప్రత్యేక మహిళా ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేసి,ప్రత్యేక వైద్య నిపుణులచే ఆరోగ్య పరీక్షలు నిర్వహించబడతాయనిఅన్నారు. వైద్యశిబిరాల్లో నేత్ర, దంత, చర్మ, చెవి, ముక్కు, గొంతు, ప్రసూతి, దెర్మటాలజీ, సైక్రియాట్రిస్ట్ వైద్య నిపుణులు పాల్గొని సేవలందిస్తారని, బీపీ, షుగర్, క్యాన్సర్, టీబీ, హిమోగ్లోబిన్, నేత్ర, గర్భిణులు, బాలింతలకు వైద్య పరీక్షలు చేస్తారని తెలిపారు. అవసరమైన మందులను అక్కడిక్కడే అందజేస్తారని, రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తారని,అలాగే మహిళలకు రక్త హీనతకు గురి కాకుండా ఉండేలా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తారని, అవసరమైన మందులను వైద్యశిబిరంలో పంపిణీ చేస్తారని, ఇట్టి అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో డిఎంహెచ్ఓ చంద్రశేఖర్, డిసిహెచ్ఎస్ వెంకటేశ్వర్లు, ఏరియా హాస్పిటల్ సూపరిటీడెంట్ దశరద, డిప్యుటీ డిఎంహెచ్ఓ జయమనోహరి, జనరల్ మెడిసిన్ డాక్టర్ మాధవ్ కుమార్, ఇమ్యూనైజేషన్ డాక్టర్ లక్ష్మణ్, ఈఎన్‌టి డాక్టర్లు నరసింహ, రాజేష్, అప్తమాలజీ డాక్టర్ నాగమణి, సైకీయాట్రిక్ డాక్టర్ స్రవంతి, జనరల్ సర్జెన్ డాక్టర్ వైష్ణవి, పల్మనాలజిస్ట్ డాక్టర్ వెంకట పాపిరెడ్డి, ఆయుష్ డాక్టర్ ఫారహిన్, కిశోర బాలికల డాక్టర్ శైలజ, ఓబిజి డిపార్ట్మెంట్ డాక్టర్ పద్మావతి, ఆరోగ్య మిత్ర తిరపతమ్మ, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సూర్య కథనానికి అపూర్వ స్పందన



మునుగోడు, మేజర్న్యూస్ : మండలంలోని చొల్లేడు గ్రామం ఎస్సీ కాలనీలో వర్షాల వలన కాలనీ మొత్తం సముద్రాన్ని తలపిస్తోందనీ గ్రామస్తులు ఆరోపిస్తూ,ఇళ్ల చుట్టూ నిల్వ నీటితో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామనీ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇట్టి విషయంపై సూర్య దినపత్రికలో బుదవారం సముద్రాన్ని తలపిస్తున్న చొల్లేడు ఎస్సీ కాలనీ అనే కథనం ప్రచురితమైంది.వెంటనే స్పందించిన మండల అభివృద్ధి అధికారి గంగుల యుగంధర్ రెడ్డి గ్రామ పంచాయతీ సిబ్బందికి ఆదేశాలు జారి చేశారు.ఎంపిడిఓ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ కార్యదర్శి గ్రామ పంచాయతీ సిబ్బందిచే వర్షాల వలన కాలనీలో నీరు నిల్వవున్న నీటిని తొలగించి, కాలనీ మొత్తం బ్లీచింగ్ పౌడర్ చల్లించారు.దీంతో గ్రామస్తులు,వృద్ధులు హర్షం వ్యక్తం చేస్తూ మండల అభివృద్ధి అధికారి కి, గ్రామ పంచాయతీ కార్యదర్శికి ,సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించిన సూర్య దినపత్రికకు, మండల సూర్య ప్రతినిధికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# నిరుద్యోగులకు అండగా ఉంటా అధైర్య పడకండి

## - మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

మునుగోడు, మేజర్న్యూస్ : నిరుద్యోగులకు అండగా ఉంటానని అధైర్య పడకండి అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నిరుద్యోగులకు హామీ ఇచ్చారు.బుదవారం నిరుద్యోగుల ఆహ్వానం మేరకు హైదరాబాదులోని గన్ పార్క్‌లో నిరుద్యోగులతో కలిసి అమరవీరుల స్థూపానికి నిరుద్యోగులు, మునుగోడు నియోజకవర్గ నాయకులతో కలిసి నివాళులర్పించినారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ మీ సమస్యలు వినడానికి అవసరమైతే అశోక్‌నగర్ చౌరస్తాకి, సెంట్రల్ లైబ్రరీకి, దిల్సుక్‌నగర్‌కి నేనే వస్తానని స్పష్టం చేశారు.



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిరుద్యోగులు పోషించిన పాత్ర వెలకట్టలేనిదన్నారు. పదేళ్లలో నిరుద్యోగుల కలలు కల్లలుగానే మిగిలిపోయాయనీ విమర్శించారు. పదేళ్ల పాలనలో ఒక గ్రూప్ వన్ కూడా వేయలేకపోయారనీ ఎద్దేవ చేశారు. టిఆర్ఎస్ పాలన కుటుంబ పాలనగా కొనసాగి అవినీతిమయంగా మారి దోచుకుని అప్పులపాలు చేశారనీ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం, ఇది ప్రజల ప్రభుత్వం అని సెప్టెంబర్ 17ను కూడా ప్రజా పాలన దినోత్సవంగా జరుపుకుంటున్నాం అని తెలిపారు. మీకు న్యాయం జరిగే వరకూ మీ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాననీ పేర్కొన్నారు.నిరుద్యోగులకు ధైర్యం చెప్పడానికి ఇక్కడికి వచ్చానని నిరుద్యోగులు అధైర్య పడకండనీ ధైర్యం ఇచ్చారు.నిరసనలు,నిర్బంధాలు ధర్నాలు అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగులు మునుగోడు నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజా పరిపాలన దినోత్సవం

మునగాల, మేజర్న్యూస్ : ప్రజా పరిపాలన దినోత్సవం సందర్భంగా బుధవారం మునగాల లోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో జరిగిన జాతీయ జెండా ఆవిష్కరణ స్వచ్ఛ సేవ ప్రతిజ్ఞ కార్యక్రమంలో పాల్గొన్న తాసిల్దార్ సరిత, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, సామాజిక సేవా కార్యకర్త గంధం సైదులు, కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కందిమండ సత్యనారాయణ చిల్లంచర్ల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

***పెన్‌పహాడ్ :*** మండల కేంద్రంలోని ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం పురస్కరించుకొని ప్రజాపాలన దినోత్సవాని ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఆయా కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగరవేశారు. పోలీస్ స్టేషన్లో ఎస్ఐ కస్తాల గోపికృష్ణ, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ధరావత్ లాలు నాయక్, మండల పరిషత్ కార్యాలయంలో మండల స్పెషల్ ఆఫీసర్ రాములు, వారి వారి సిబ్బందితో కలిసి జాతీయ జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రాంతానికి విమోచన కలిగించిన అమరవీరులను పలువురు స్మరించుకొని నివాళులర్పించారు.

***మునగాల :*** తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా బుధవారం మునగాల మండల భారతీయ జనతా పార్టీ ఆఫీసులో భారతీయ జనతా మండల పార్టీ అధ్యక్షుడు మైలారి శెట్టి నాగేశ్వరరావుజాతీయ జెండా ఆవిష్కరణ చేసి మండల బిజెపి అధ్యక్షుడు మాట్లాడుతూ 17 సెప్టెంబర్ 1948 లో ఆనాటి హోం శాఖ మంత్రి కీర్తిశేషులు సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆధ్వర్యంలో ఆపరేషన్ పోలో పేరుతో సైనిక చర్య చేపట్టి హైదరాబాద్ సంస్థానాన్ని భారత ప్రభుత్వంలో విలీనం చేయడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు జిల్లా జనార్ధన్ రావు, భద్రం దాస్ కృష్ణ ప్రసాద్,శ్రీనివాస్ రెడ్డి, గోవింద చారి, వినోద్, పనస రమేష్,వీరబాబు, శృతి, రెడ్డిపల్లి సైదులు, మండవ సైదులు, దాసరి రమేష్ దొంగరి సత్యం తొగర్ లక్ష్మయ్య సురేష్, కార్యక్రమం పాల్గొన్నారు.

# ఐక్యమత్యంతో ఉంటూ ముందుకు వెళ్లాలి

పెన్‌పహాడ్, మేజర్న్యూస్ : ఐక్యమత్యంతో ఉంటూ అందరూ కలిసి ముందుకు వెళ్లాలని, రానున్న స్థానిక సంస్థలు విజయం సాధించాలని సూర్యాపేట జిల్లా తెలంగాణ వికాసంతి అధ్యక్షులు ధూపహాడ్ మాజీ సర్పంచ్ బిట్టు నాగేశ్వరరావు అన్నారు. మండల పరిధిలోని ధూపహాడ్ గ్రామంలో బుధవారం స్థానిక సంస్థల ఎన్నికల విజయం పై, రైతుల సమస్యల పై, దుపహాడ్ లింగాల పరిధిలో ఎంపీటీసీ ప్రాదేసుక నియోజకవర్గం ఇన్చార్జి రాపర్తి శ్రీనివాస్ గౌడ్‌తో కలిసి స్థానిక సంస్థల ఎన్నికల బిఆర్ఎస్ పార్టీ సమావేశం జరిగినది. ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ రైతులకు కాలేశ్వరం జలాలు రాక ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని, రైతులకు యూరియా కొరత వేధిస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఆరు గ్యారెంటీలు ఏ ఒక్కటి అమలు కాలేదని, ఇట్టి సమస్యలను ప్రజల్లోకి తీసుకుపోవలసిన అవసరం ప్రతి ఒక్క బీఆర్ఎస్ కార్యకర్తపై ఉన్నదని వారన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు అందరూ కూడా ఐక్యమత్యంతో ఉండి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాలని వారన్నారు ఈ కార్యక్రమంలో జడ వీరయ్య, మల్లెపల్లి రామయ్య ,ఎరుకల శేఖర్, హుస్సేన్, సైదయ్య, ఎడవల్లి మధుబాబు, గుగ్గిళ్ళ ప్రేమ్ కుమార్ , కాలే బు,నన్నే పంగ గురవయ్య, మనోజ్ కుమార్, గుంజ గోవిందరావు, మాతంగి అరవిందు, ఎలకల జయమ్మ, నన్నెపంగా మాధవి, గుగ్గిళ్ళ స్వాతి, దొంగరి కోటమ్మ, దొంగరి మంగమ్మ, చెరుకుపల్లి సావిత్రమ్మ, ధనలక్ష్మి, గీత సరోజినమ్మ ,కత్తి మహేష్, మసనం నిఖిల్, అత్తి సాయి, తదితరులు పాల్గొన్నారు.



# వనమాల షాపింగ్ మాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే సామేల్



మోత్కూర్, మేజర్‌న్యూస్ : మున్సిపల్ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన వనమాల షాపింగ్ మాల్‌ని బుధవారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సామెల్ మాట్లాడుతూ వినియోగదారులకు తక్కువ ధరలో నాణ్యమైన వస్త్రాలు అందించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే సామెల్‌కి షాపింగ్ మాల్ యాజమాన్యం పూలబొకే అందజేసి, శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో షాపింగ్ మాల్ నిర్వాహకులు వనమాల సతీష్, ఇమ్మడి రోహిత్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ గుర్రం లక్ష్మీనర్సింహా రెడ్డి, మార్కెట్ చైర్మన్ నూనెముంతల విమల వెంకటేశ్వర్లు, సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, ఏపిఐడిసి మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరి రెడ్డి, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వంగాల సత్యనారాయణ, గుండగోని రామచంద్రు, మున్సిపల్ మాజీ చైర్మన్ గుర్రం కవిత, మాజీ వైస్ చైర్మన్ వెంకటయ్య, మార్కెట్ డైరెక్టర్లు, మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సీఎం సహాయనిధి ఒక వరప్రసాదం

## ఎమ్మెల్యే బాలునాయక్



దేవరకొండ, మేజర్‌న్యూస్ : పేదలకు సీఎం సహాయనిధి ఒక వరప్రసాదమని దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ అన్నారు. బుధవారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన నియోజక వర్గంలోని వివిధ మండలాలకు చెందిన 306 మంది లబ్ధిదారులకు 1 కోటి 13 లక్షల 12వేల 2వందల రూపాయల సీఎం సహాయనిధి చెక్కులను అందజేసి ఆయన మాట్లాడారు. ప్రజల ఆరోగ్యం కాపాడడం, పేదలకు ఆర్థిక బరోసా కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. అనారోగ్యంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద ప్రజలకు సీఎం సహాయనిధి ఎంతో ఉపకరిస్తుందన్నారు. ప్రతి అర్హుడికి సహాయం అందేలా నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. చెక్కులను అందజేసినందుకు లబ్ధిదారులు ఎమ్మెల్యేకు, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నియోజక వర్గ ముఖ్య నేతలు, మాజీ జడ్పిటిసిలు, మాజీ ఎంపిపిలు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసిలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్‌ఎస్‌యుఐ నాయుకులు పాల్గొన్నారు.

# సీపీఎం నాయకునికి ప్రభుత్వ విప్ నివాళి

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : గుండెపోటుతో మరణించిన సీపీఎం నేత ఎస్ కే లతీఫ్ మృత దేహానికి ఆలేర్ ఎంఎల్ఏ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య బుధవారం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మృత దేహం పై పూలదండ వేశారు. గుట్ట ప్రాంతంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేసిన గొప్ప వ్యక్తి లతీఫ్ అన్నారు. మైనార్టీ హక్కుల పరిరక్షణ కోసం కృషి చేసిన నాయకుడని కొనియాడారు. ఆయన వెంట సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, కాంగ్రెస్ నాయకులు బందారపు బిక్షపతి, ముక్కెర్ల మల్లేష్ యాదవ్, ఎరుకల హేమందర్, గుండ్లపల్లి భరత్ తదితరులు పాల్గొన్నారు.

# ఔషధ నియంత్రణ పరిపాలన శాఖ ఏడి కార్యాలయం ఎదుట ఎగరని జాతీయ జెండా




నల్లగొండ ప్రతినిధి, మేజర్‌న్యూస్ : సెప్టెంబర్ 17న నల్లగొండ డ్రగ్స్ కంట్రోల్ ఏడి కార్యాలయం ఎదుట జాతీయ జెండాను అధికారులు ఎగరవేయలేదు. జాతీయ జెండాను ఎందుకు ఎగరవేయలేదని మీడియా ప్రతినిధులు అడగడంతో కార్యాలయ ఉద్యోగి నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చాడు. దీనికి తోడు జాతీయ జెండా ఎగురవేయాలని అధికారులు ఎవరూ మాకు చెప్పలేదే, అయినా ఈరోజు ఏముంది అంటూ నల్లగొండ డ్రగ్స్ కంట్రోల్ అసిస్టెంట్ డైరెక్టర్ కార్యాలయ ఉద్యోగి మీడియాతో నిర్లక్ష్యంగా వ్యవహరించారు. సెప్టెంబర్ 17న ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో, పట్టణ, స్థానిక సంస్థలలో, గ్రామపంచాయతీలలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జాతీయ జెండాను ఎగరవేయాలని స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించి, స్పష్టంగా ఆదేశాలు ఇచ్చింది. కానీ ఈ ఆదేశాలు మాత్రం నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఔషధ నియంత్రణ శాఖ ఏడి కార్యాలయం సిబ్బందికి మాత్రం వర్తించలేదు. తమ కార్యాలయం సందులో ఎవరికీ కనిపించని విధంగా పై అంతస్తులో చిన్న ఇరుకు గదుల్లో ఉండడం వల్ల తమ కార్యాలయాన్ని ఎవరూ గమనించలేరనుకున్నారో ఏమో కానీ ఏడీ కార్యాలయం సిబ్బంది మాత్రం జాతీయ జెండాను ఎగర వేయకుండా దర్జాగా తాళం వేసి వెళ్లారు. డ్రగ్ కంట్రోల్ ఏడి కార్యాలయం ఎదుట జాతీయ జెండా ఎగరవేయలేదన్న సమాచారం మేరకు కార్యాలయానికి వెళ్లిన మీడియా ప్రతినిధులకు కార్యాలయంలో ఏ ఒక్క సిబ్బంది కనిపించలేదు. ఫోన్ ద్వారా మీడియా ప్రతినిధి ఒకరు కార్యాలయ ఉద్యోగికి ఫోన్ చేసి వివరణ అడగగా ఆయన దురుసుగా సమాధానం చెప్పడమే కాకుండా పనిలో పనిగా మీరు పేపర్ ఏమి రాసుకుంటారో రాసుకోండి అంటూ ఉచిత సలహా కూడా ఇచ్చారు. దీన్నిబట్టి ఆయన కార్యాలయ విధులను ఎంత నిబద్ధతతో నిర్వహిస్తున్నాడో అర్థమవుతుంది. ఈ కార్యాలయంలో పనిచేసే ఈ ఉద్యోగి దీర్ఘకాలికంగా స్థాన చలనం లేకుండా ఇక్కడే విధులు నిర్వహిస్తూ పై అధికారులను డమ్మీ లుగా చేసి కార్యాలయంలో కర్ర పెత్తనం చేస్తున్నట్లు కార్యాల యం పై వివిధ పనుల కోసం వచ్చే మెడికల్ షాప్ ల యజ మానులు ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారులు విధి నిర్వహణలో భాగంగా బయటకు వెళ్ళినప్పుడు కార్యాల యంకు వచ్చే వ్యాపారులపై తన నోటి దురుసుతనంతో ఇబ్బందులు పెడుతున్నాడని ఇప్పటికే పలువురు వ్యాపారులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి కార్యాలయం ఎదుట జాతీయ జెండాను ఎగరవేయని సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కలెక్టర్‌ను కోరుతున్నారు. ఈ విషయంపై సంబంధిత ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు సామాజిక కార్యకర్తలు తెలిపారు.

***పని ఒత్తిడి భారంతో జెండాను ఆవిష్కరించలేదు : డ్రగ్ ఇన్స్‌పెక్టర్ రంజిత్***

పని ఒత్తిడి భారంతో బుధవారం నల్లగొండలోని ఔషధ నియంత్రణ ఏడి కార్యాలయం ఎదుట జాతీయ జెండాను ఆవిష్కరించలేకపోయామని జిల్లా ఔషధ నియంత్రణ అధికారి రంజిత్ చెప్పారు.

# మాతా శిశు మరణాల అరికట్టేందుకు కృషి చేయాలి

## - జిల్లా సంక్షేమ అధికారి కేవీ కృష్ణవేణీ



నల్లగొండ ప్రతినిధి, మేజర్‌న్యూస్ : జిల్లాలో మాతా శిశు మరణాలను అరికట్టేందుకు ప్రతి అంగన్వాడీ కార్యకర్త కృషీ చేయాలని జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారి కేవీ కృష్ణవేణీ అన్నారు. నల్లగొండ ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో పోషన్ బీ-పడాయి బీ కార్యక్రమం పై అంగన్వాడీ టీచర్లకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో బుధవారం టీఎన్జీవోస్ భవన్లో ముగిసింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లు తమ సర్వేలో ఉండే మహిళలపై ప్రత్యేక దృషి పెట్టాలన్నారు. తమ సర్వేలో గర్భిణీలను త్వరగా రిజిస్ట్రేషన్ చేసి వారికి పౌష్టికాహారం అందించాలన్నారు. గర్భం దాల్సిన నాటి నుండి ప్రసూతి అయి పిల్లలు స్కూల్కు వెళ్లేంత వరకు వారికి నాణ్యమైన ఆహారం అందించాలన్నారు. గర్భిణిగా ఉన్నప్పుడు వారి ఆరోగ్యం, పిల్లలు వచ్చాక పిల్లల ఆరోగ్యం వారు వయస్సుకు తగిన బరువు, ఎత్తు పెరుగుతున్నారా లేదా ప్రత్యేకంగా గుర్తించాలన్నారు. చిన్నారులకు ఆహారంతో పాటు విద్యను కూడా అందించాలని సూచించారు. చదువు పట్ల అక్షరాలను గుర్తించేలా ప్రీస్కూల్ కార్యక్రమాలు చేయించాలన్నారు. చిన్నారులకు శారీరక, మానసిక, సామాజిక అభివృద్ధికి ప్రీస్కూల్ కార్యక్రమాలు సక్రమంగా నిర్వహిస్తు వెనకబడిన పిల్లలపై ప్రత్యేకంగా శ్రద్ధచూపించాలన్నారు. రుప్రతి బిడ్డ సమగ్రంగా ఎదగాలంటే టీచర్లుగా మీవంతు కృషి అవసరమని వివరించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ తూముల నిర్మల సూపర్వైజర్లు పార్వతి, జయమ్మ, మల్లేశ్వరి, లక్ష్మమ్మ, మంజుల, శ్రీలత, పద్మ, సరస్వతి, ప్రణీత, వినోదకుమారి, స్వరూప పోషణ్ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ సతీష్ అంగన్వాడీ కేంద్రాల టీచర్లు పాల్గొన్నారు.

# మోత్కూరు మండలాని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

మోత్కూర్, మేజర్‌న్యూస్ : సెప్టెంబర్ 17 2026 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టనున్న అసెంబ్లీ పునర్విభజనలో భాగంగా మోత్కూరు మండలాన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర



అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ కోరారు. బుధవారం ఈ మేరకు మోత్కూరుకు వచ్చిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్‌కు బీసీ రిజర్వేషన్ సాధన సమితి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గత నాలుగు దశాబ్దాల క్రితమే మోత్కూరు మండలం తాలుకా కేంద్రంగా కొనసాగినప్పటికీ పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్లుగానే అభివృద్ధిలో ఆమడ దూరంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. నాడు రామన్నపేట, నేడు తుంగతుర్తి నియోజకవర్గాలలో పెద్ద మండలమైన మోత్కూరు మండలం గ్రామ పంచాయతీ నుంచి మున్సిపాలిటీగా 6ఏళ్లు మారిన ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందన్నారు. 5మండలాలకు అనుసంధానంగా ఉన్న మోత్కూరు మండలం నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు కావడానికి అన్ని అర్హతలు ఉన్నాయని పేర్కొ న్నారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి పట్టణ అధ్యక్షుడు నిలిగొండ మత్స్యగిరి, మర్రి కమల్‌నాథ్ పాల్గొన్నారు.

# ఆలయంలో ఏకాదశి పర్వదినం సందర్భంగా లక్ష పుష్పార్చన



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ఏకాదశి పర్వదినం సందర్భంగా యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో లక్ష్మీ నరసింహులకు లక్ష పుష్పార్చన ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. ప్రధానాలయంలోని ముఖమండపంలో నయన మనోహరంగా అలంకరించిన ఉత్సవ మూర్తులకు వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ సహస్రనామలతో లక్ష పుష్పార్చన అత్యంత వైభవంగా చేపట్టారు. పాంచ రాత్ర ఆగమ శాస్త్రోక్తంగా లక్ష్మీ నరసింహుడికి వివిధ రకాల పుష్పాలతో లక్ష పుష్పార్చన నిర్వహించారు. లక్ష పుష్పార్చన విశిష్టతను ఆలయ అర్చకులు భక్తులకు తెలియజేసారు. లక్ష పుష్పార్చనలో భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. బుధవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఖజానా 42,98,522.